# आदि शंकराचार्य आम्नाय पीठ महानुशासन मनीषी परिषद् (पं)

Dt. 8/31/2026, नई दिल्ली

పూజ్య

శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామివారికి, శృంగేరి, చిక్కమగళూరు జిల్లా, కర్ణాటక — 577 139.

మరియూ సమాచారము గురించి వీరికి,

అడ్మినిస్ట్రేటర్, శ్రీ శృంగేరి మఠము ,శృంగేరి, కర్ణాటక — 577 139. adminoffice@sringeri.net, seva@sringeri.net

శ్రీ విధుశేఖర భారతి , శృంగేరి,

విషయం: ప్రస్తుత సమాజంలో సామాన్య ప్రజలకు గందరగోళానికి , అనేకరకాల గొడవలకి దారితీస్తున్న ఒక వివాహ ఆహ్వాన పత్రిక , అందులో జగద్గురువులు గా పేర్కొంటూ "శ్రీ విధుశేఖర భారతి" పేరుతో వారి ఆశీర్వాదములతో అని పేర్కొంటూ ఒక హిందూ యువకునికి ఒక ముస్లీమ్ యువతి కి వివాహము( 04-09-2026 ) పేరుతో ఒక ఆహ్వాన పత్రిక, తెలంగాణా లో కీసరగుట్ట లో వివాహము , ఈ విషయాల పై 48 గంటలలో మీనుండి అత్యవసర వివరణ, కోరుతూ మఠ సంప్రదాయాలు మరియు ఇతర అంశాలపై కూడా మీనుండి తగు శాస్త్ర బద్ద ప్రమాణాలతో వివరణ కోరుచున్నాము , 48 గంటలలో మీ నుండి ఎటువంటి సంతృప్తి కరమైన ప్రమాణబద్ధమైన ఏ సమాధానము రాని యెడల, ఈ అవైదిక హిందూ - ముస్లీమ్ వివాహము, మరియు ఇతర అవైదిక కార్యమములు మీ అనుమతి తోనే అధర్మముగా జరుగుచున్నని అని భావించబడును,

గౌరవనీయులైన శ్రీ భారతి తీర్థ స్వామివారికి ,

సనాతన ధర్మానికి విరుద్ధముగా , ప్రస్తుత సమాజంలో హిందూ సామాన్య భక్తులను గందరగోళానికి గురిచేస్తూ , "హిందూ — ముస్లీమ్" లమధ్య గొడవలకి, చర్చలకు , దారి తీసేలా శ్రీ విధుశేఖర భారతి ఆశీస్సులతో గల "ఒక హిందూ యువకుడు, ఒక ముస్లీమ్ యువతి" "వివాహ ఆహ్వాన పత్రిక" విషయంపై శ్రీ శృంగేరి మఠ యాజమాన్యమునకు , శ్రీ భారతి తీర్థ స్వామివారికి దృష్టికి అత్యవసరంగా ఈ లేఖను వ్రాస్తూ తక్షణ చర్యకై , తగు సంతృప్తికరమైన స్పష్టమైన సమాధానాలు కొరకు, 2500 సం ఆది శంకరాచార్యుల ఆమ్నాయ పీఠాల , పరంపరా , సంన్యాస పరంపరగా,. ఇత్యాది విషయములపై కూడా లిఖిత వివరణ కొరుతూ

వివాహ ఆహ్వాన పత్రిక పై అత్యవసర వివరణ: కీసరగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో చి|| హరీష్ మరియు చి|| ల|| సౌ|| రుక్సానా (మహమ్మద్ నూరుద్దీన్ మరియు రహమత్ బీ ల పుత్రిక) ల మధ్య ( 04-09-2026 ) జరగబోయే వివాహానికి సంబంధించి అని ఒక ఆహ్వాన పత్రిక ప్రచారంలో అన్ని చోట్లా ప్రచారముచేయబడుతున్నది . మా సంస్థకి కూడా కొంతమంది ఫిర్యాదు చేసినారు, ఆ పత్రిక లో శ్రీ విధుశేఖర భారతి ని " జగద్గురువు గా ఆయన ఆశీస్సులతో... అని స్పష్టంగా ముద్రించి ఉన్నారు. ఈ విషయమై మేము క్రింది అంశాలపై అత్యవస రముగా వివరణ కోరుతున్నాము:

1) ఇటువంటి సంపూర్ణ అవైదిక, అప్రామాణికమైన ధర్మ విరుద్ధమైన "వివాహమనే" పేరుతో జరిగే ఈ అవైదిక కార్యక్రమమునకు మీరు ఏమైనా అనుమతి ఇచ్చారా ?

2) అసలు ఇటువంటి వివాహము "తెలంగాణా" లో ఒకటి జరుగుతున్నది అని మీకు తెలుసా ?

3)ఈ వివాహ ఆహ్వాన పత్రికపై శ్రీ విధుశేఖర భారతి స్వామివారి ని "జగద్గురు" అని పేరును ముద్రించి, దాని తరువాత ఈ వివాహమునకు వారి ఆశీసులు అని వ్రాసి నారు ఈ విషయముపై , శృంగేరి మఠ నిర్వాహకులు నుండి గానీ, శ్రీ భారతీ తీర్థ స్వామివారి నుండి గానీ లేదా శ్రీ విధుశేఖర భారతి నుండి గానీ వారు ఏరకమైన అనుమతి లేదా ఆశీర్వాదములు తీసుకున్నారా ?

మీరు ఏమైనా ఇచ్చినారా ?, అటువంటి ఆశీర్వాదములు ఆ "హిందూ – ముస్లీమ్" యువతి, యువకులు ఏమైనా పొందినారా ?
చి|| హరీష్ మీ మఠము భక్తుడా ?, విధుశేఖర భారతి ని ప్రత్యక్షంగా ఎప్పడైనా కలుసుకున్నాడా ?
4)ఈ విషయం శృంగేరి మఠము దృష్టికి లేదా శ్రీ భారతి తీర్థ స్వామివారికి , లేదా విధుశేఖర భారతి కి లేదా PA లేదా PS లేదా మఠము అధికారుల దృష్టికి ఏవిధమైన ఇమెయిల్ , పోస్ట్ ద్వారా లేదా మరి ఏ ఇతర రూపములోనైనా ( ఫోన్ కాల్/ వాట్సాప్ సందేశాలు ) వీరికి ఆశీర్వాదములు కొరకు నివేదన, లేక ఏమైనా పత్రములు వచ్చినాయా ? లేక ఏమైనా ఆన్లైన్ రూపములో సేవలతో మీ ఆశీర్వాదానికి ఏదైనా నివేదన వచ్చినదా ?

5) లేదా ఒకవేళ తెలంగాణా లో మీ మఠ ప్రతినిధులమని చెప్పకునే ఎవరైనా , లేదా తెలంగాణలో మీ అంగసంస్థల మఠాల వారి నుండి ఏమైనా ఎవరైనా ఇటువంటి పత్రికలని మీదగ్గరకి ప్రత్యక్షంగా గాని లేదా పరోక్షంగా గాని తీసుకువచ్చారా ? సమర్పణ చేశారా ?, అటువంటివి మీ గమనానికి వచ్చాయా ? వస్తే ఎప్పడు , దానిపై మీరు ఏమి చర్య తీసుకున్నారు ?

6) ఒకవేళ తొందరపాటులో చూసుకోకుండగా మీ మఠ స్వామివారి PA లేదా PS లేదా మఠము CEO లేదా కంప్యూటర్ ఆపరేటర్ , ఆన్లైన్ సేవల నుండి వారినుండి ఎటువంటి రూపములో నైనా , కుంకుమా , ప్రసాదము, ఆశీర్వాద పత్రములు వంటివి ఏమైనా పంపారా ?

7) అసలు తెలంగాణా రాష్ట్రములో మీ మఠానికి అధీకృతమైన ప్రతినిధులు ?, వారి సంపూర్ణ వివరములు ? విధులు ? ,8) ఒకవేళ దీనికి మీరు ఎలాంటి అనుమతి ఇవ్వకపోతే, విధుశేఖర భారతి పేరుతో వారిని జగద్గురువుగా శ్రీస్వామివారి పేరును అక్రమంగా ఉపయోగించినందుకు గానూ, భక్తులలో ఉన్న సంశయాలను నివృత్తి చేయడానికి అటువంటి అవైదిక కార్యక్రమమును ఖండిస్తూ 48 గంటలలోపు మీ మఠము తరఫున అధికారికంగా ఒక ప్రకటన/వివరణ విడుదల చేయాలని వినయపూర్వకముగా కోరుతున్నాము.

9) ఈ విషయము మీ దృష్టికి వస్తే ఎప్పడు వచ్చినది ? , దానికి మీరు ఏమి సమాధానము ఇచ్చిన్నారు ?, ఖండిచారా ?, లేక ఆశీర్వదించారా ? లేదా మౌనముగా ఉన్నారా ? మరల ఇటువంటి కార్యములు ఎవరూ , ఎప్పడూ ,ఎక్కడా చేయకుండగా, చేయకుడనివిధముగా మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారో కూడా తెలుపవలెను ,

Shloka 52:विरुद्धाचरणप्राप्तावाचार्याणां समाज्ञया। लोकान् संशीलयन्त्यैव स्वधर्माप्रतिरोधतः॥
అనువాదం: ఆచార్యులు తమకు అధికారం కలిగిన ప్రాంతాలలోని ప్రజలను ఎల్లప్పడూ గమనిస్తూ ఉండాలి. ప్రజలు ధర్మానికి విరుద్ధంగా ప్రవర్తించకుండా చూసుకోవాలి. తమకు అప్పగించబడిన ప్రాంతాలలో నిరంతరం సంచరిస్తూ, ప్రజలు తమ స్వధర్మానికి విరుద్ధంగా కాకుండా, తమ తమ ధర్మశాస్త్రాలలో నిర్దేశించబడిన విధంగానే ప్రవర్తించేలా మార్గనిర్దేశం చేయాలి.

Shloka 54: वर्णाश्रमसदाचारा अस्माभिर्ये प्रसाधिताः। रक्षणीयाः सदैवैते स्व-स्व भागे यथाविधि॥
అనువాదం: మను మహర్షి వంటి మహాత్ములు నిర్దేశించిన ధర్మ నియమాలను మేము భాష్య, ప్రకరణ గ్రంథాలలో ఆమోదించి, పునఃస్థాపించాము. మేము స్థాపించిన వర్ణాశ్రమ ధర్మాన్ని——నాలుగు వర్ణాలు, నాలుగు ఆశ్రమాలు——ఆచార్యులు తమ తమ ప్రాంతాలలో ఎల్లప్పడూ కచ్చితంగా పరిరక్షించాలి.

Shloka 55: यतो विनष्टिर्महती धर्मस्यास्य प्रजायते मान्द्यं सन्त्याज्यमेवात्र दाक्ष्यमेव समाश्रयेत्॥ అనువాదం : వైదిక ఆర్య ధర్మం మానవ ధర్మం, వర్ణాశ్రమ ధర్మం, మోక్ష ధర్మం అనే మూడు ధర్మాల సమ్మేళనం. ఇది అందరికీ ఎల్లప్పడూ శ్రేయస్కరం. కానీ స్వల్పదృష్టి గలవారి కారణంగా ఇది క్షీణిస్తోంది. అందువల్ల, అలాంటి ఆలోచనలను విడిచిపెట్టి ధర్మబద్ధమైన, సదాచార మార్గాన్ని అనుసరించాలి.

Shloka 63: एक एवाभिषेच्यः स्यादन्ते लक्षणसम्मतः। तत्तत्पीठे क्रमेणैव न बहु युज्यते क्वचित्॥
"ఒక్క" విప్ర సన్యాసిని మాత్రమే ఆ పీఠానికి నూతన ఆచార్యులుగా అభిషేకించి నియమించాలి. ఒకే పీఠానికి ఒకరికి మించి ఇద్దరు

సన్యాసులను అభిషేకించడం లేదా నియమించడం పూర్తిగా అనుచితం మరియు నిషిద్ధం. లేదా ఒకే పీఠానికి ఒకే సారి ఇద్దరు పీఠాధిపతులుగా లేదా ఇద్దరు శంకరాచార్యులు ఉండడం సాధ్యం కాదు. ఒకే పీఠానికి ఒకరి కంటే ఎక్కువ మంది సన్యాసులను నియమించడం లేదా అభిషేకించడం, సమానాంతరముగా ఉండటం పూర్తిగా నిషేధించబడింది.

ఈ రకముగా ప్రవర్తించుట ధర్మ విరుద్ధము, శ్రీ ఆది శంకరాచార్యులవారు ఆదేశాలకు మఠ నియమాలకు విరుద్ధము
Shloka 69: चातुर्वर्ण्य यथायोग्यं वाङ्मनःकायकर्मभिः। गुरोः पीठं समर्चेत विभागानुक्रमेण वै॥
Shloka 71: धर्मो मूलं मनुष्याणां स चाचार्यावलम्बनः। तस्मादाचार्यसुमणेः शासनं सर्वतोऽधिकम्॥

ఇదే ధర్మవ్యవస్థ. విశ్వం ఉనికికి ఇదే కారణం; మరో విధంగా చెప్పాలంటే, ఈ ధర్మవ్యవస్థపైనే విశ్వం యొక్క ఉనికి ఆధారపడి ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, శ్రుతి, స్మృతి, పురాణాలు, ఇతిహాసాలు మరియు నీతిశాస్త్రాలను లోతుగా అధ్యయనం చేసి, పరిశీలించి, సనాతన వర్ణాశ్రమ ధర్మాన్ని పరిరక్షించడానికి ఈ గ్రంథం రచించబడింది. కాబట్టి, ఇందులో నిర్దేశించిన ధర్మవ్యవస్థను ఆచార్యుడు మరియు రాజు ఇద్దరూ తప్పక పాటించవలసినది.

మఠ సంప్రదాయాలు మరియు బిరుదుల దుర్వినియోగం:

10) మన సనాతన ధర్మ సంప్రదాయాల ప్రకారం, 2500 సంవత్సరాల ఆది శంకరాచార్యులవారి మఠామ్నాయ మహానుశాసనము ప్రకారము ఒక మఠములో ఒక్కరే అధిపతులుగా ఉందురు, ఉంటారు, ఉండాలి ఈ నియమాలను అతిక్రమింపరాదు, ప్రస్తుతము పూజ్యశ్రీ భారతీ తీర్థ స్వామివారు అధిపతులు, ఆయన అధిపతిగా ఉన్న సమయంలో, మరొక లేదా సమాంతరగా ఇంకొక "జగద్గురు" లేదా "శంకరాచార్య" అని, బిరుదులను ఉపయోగించడం సంప్రదాయానికి విరుద్ధము . అటువంటి సమయములో మఠామ్నాయ మహానుశాసనము నకు విరుద్ధముగా శృంగేరి మఠము సంప్రదాయ, ధర్మ విరుద్ధముగా ఆది శంకరాచార్యులవారు ఆదేశాలకు విరుద్ధముగా ప్రవర్తిచటము ఆచార్యుల ఆదేశాలను ఉల్లంఘించుచున్నారు దీనికి మీ సమాధానము,

ప్రశ్నలకు రాతపూర్వక వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాము:
గతంలో పంపిన విజ్ఞప్తులపై వివరణలు: గతంలో మేముమీకు పంపిన పలు నోటీసులు https://mathamnayamanishiparishad.org/en_US/public-notice-regarding-sringeri-math ఎలాంటి ప్రత్యుత్తరం లభించలేదు. కావున మిమ్మల్ని ఏవిధముగా ధర్మాచార్యులుగా ? గుర్తించవలెను ,

11. ఆది శంకరాచార్యుల కాలక్రమ స్పష్టత: ఆది శంకరాచార్యుల వారు చతురామ్నాయ మఠములను స్థాపించి 2500 సంవత్సరాలు , కానీ శృంగేరి మఠము కేవలము 1200 సంవత్సరాల గా ఎందుకు అబద్దాలు చెబుతున్నారు ?,
12. 2500 సంవత్సరాలు వైదిక సనాతన ఆది శంకరాచార్యుల వారి మూల పరంపరని కాదని వైదీశీకుల ఆంగ్లేయుల, మొఖాలే , నెహురూ వంటి వారు చెప్పినదాని ప్రాణముగా తీసుకుని 2500 సం మూలపరంపరకి విరుద్ధముగా ఎందుకు ప్రవర్తిస్తున్నారు ? దీనిని 1200 సాధించటానికి అనేక మంది పండితులతో ఎందుకు తప్పుడు పుస్తకాలు వ్రాయిస్తున్నారు ?, తప్పుడు ప్రవచనాలు, అబద్దాలు చెప్పిస్తున్నారు ?,
13. సన్న్యాస నియమాలు: వైదిక సంప్రదాయంలో 'పరమహంస పరివ్రాజక "దండ" సన్న్యాసం' స్వీకరించడానికి ఉన్న అర్హత ఇది కేవలము బ్రాహ్మణులకు మాత్రమే విహితమైనది , అటువంటి వాటిని ఒక "వైశ్య వ్యక్తికి "ఉపేష్ బాబు" ( వామనాశ్రమ అని పేరుపెట్టి) ఇప్పించి అటు వైశ్య కులాన్ని ఇటు దశనామ సంన్యాస పరంపరను , సంప్రదాయాన్ని ఎందుకు భ్రష్టు పట్టిస్తూన్నారు ?,
14. శ్రీ చంద్రమౌళీశ్వర లింగ విషయములో కూడా అబద్దాలు : ఆది శంకరాచార్యుల వారు ఆమ్నాయ మఠాలకు ఒక్కొక్క శ్రీ చంద్రమౌళీశ్వర లింగాన్ని ప్రసాదించారు. మరి శృంగేరి లో రెండు చంద్రమౌళీశ్వర లింగాలు ఏరకంగా వచ్చినాయి ? అసలు చంద్రమౌళీశ్వర లింగము ఏది ? ఎక్కడ ఉన్నది ?

ఈ విషయాలపై 48 గంటలలోపు శృంగేరి మఠము తరఫున ఒక అత్యవసర వివరణాత్మక సమాధానముతో ప్రకటన విడుదల చేయాల్సిందిగా కోరుతున్నాము.

జతచేయబడినవి :



శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

॥ శ్రీ గురుభ్యో నమః ॥

జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి ఆశీస్సులతో....

**వివాహ మహోత్సవ ఆహ్వాన శుభపత్రిక**

జానకస్య కమలాఞ్జలాంజలి పుటే యా పద్మరాగాయితా। న్యస్తా రాఘవ మస్తకే చ విలసత్ కుందప్రసూనాయితా॥
స్రస్తా శ్యామల కాయకాంతి కలితా యా ఇంద్రనీలాయితా। సా నః పాతు మనోహరా లలితయా మాంగల్య సూత్రాయితా॥

స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర శ్రావణ మాస బహుళ అష్టమి శుక్రవారం తేది 04-09-2026
ఉ॥ గం॥ 11:16 ని॥ లకు రోహిణి నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున
శ్రీమతి కొల్లూరి అరుణ - కీ॥శే॥ కొల్లూరి కుమారస్వామి గార్ల జ్యేష్ఠ పుత్రుడు

చి॥ **హరీష్** కు

చి॥ల॥సౌ॥ **రుక్సాన** ని

(మహ్మమూద్ నూరుద్దీన్ - రహిమత్ బీ గార్ల కనిష్ఠ పుత్రిక)

ఇచ్చి వివాహము జరిపించుటకు దైవజ్ఞులైన పెద్దలు నిర్ణయించినారు. కావున తామెల్లరు సకుటుంబ సపరివార సమేతముగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి, భోజనతాంబులాదులు స్వీకరించి మమ్మానందింపజేయ ప్రార్థన.

కళ్యాణ వేదిక :
**శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం**
కీసర గుట్ట, కీసర మం॥,
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా.

విందు : వివాహానంతరము

మా బావ పెళ్ళికి అందరు తప్పకుండా రండి!!
అశ్రీత్, శాన్విత

ఆహ్వానించువారు
**శ్రీమతి కందుల అక్షయ**
**శ్రీ కందుల అనిల్**

అమ్మమ్మ-తాతయ్య, కొల్లూరి పవన్ కళ్యాణ్ గార్ల మరియు బంధు మిత్రుల అభినందనలతో...

**ప్రతి : పురి శ్రీ గోవర్ధన మఠము – పురి,**

With Pranama's,
Office In charge ASMMMP Trust


Office: No. 114, Top Floor, Satya Niketan, New Delhi – 110021
www.mathamnayamanishiparishad.org , mathamnayamanishiparishad@gmail.com